teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 41 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 16 జూలై 2025 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## భూమికి తిరిగి వచ్చిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా



- అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల విజయవంతమైన మిషన్
- ఏడు మైక్రోగ్రావిటీ ప్రయోగాలు నిర్వహించిన శుక్లా
- దీర్ఘకాలిక అంతరిక్ష నివాసానికి కీలకమైన డేటా సేకరణ
- అంతరిక్ష ప్రయాణం అద్భుతమైనదిగా అభివర్ణించిన శుక్లా

02

# పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తు

## పోలింగ్ సిబ్బంది డేటా సిద్ధం చేయాలని ఈసీ ఆదేశం

- గత ఏడాదిగా ప్రత్యేక అధికారుల "గ్రామాల" పాలన
- తొలుత ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహణ యోచనలో ప్రభుత్వం
- త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభం మొదలైంది. గత సంవత్సర కాలంగా పల్లెల్లో సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులతో గ్రామాల పరిపాలనను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడెప్పుడు పంచాయతీ ఎన్నికలు అని ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుంది.






## కవితకు మంత్రి పదవి ఆఫర్..?

- కాంగ్రెస్ - కవిత మధ్య అనధికారిక ఒప్పందం..?
- కాంగ్రెస్ పెద్దలు చెప్పాలని డిమాండ్: తీన్మార్ మల్లన్న
- బీసీలపై అగ్రకులాల దాడి నేపథ్యంలో మల్లన్న ఆగ్రహం
- బీసీలంతా ఏకమైతే అగ్రకులాలు పత్తాలేకుండా పోతాయ్
- రాజకీయ పార్టీగా బీసీల ఏకీకరణకు మల్లన్న పిలుపు

02



## బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ తీవ్ర అభ్యంతరం

- కేంద్రానికి సీఎస్ లేఖ
- అజెండా నుంచి బనకచర్లను తొలగించాలని డిమాండ్
- సీఎం రేవంత్ ఆదేశాల మేరకు కేంద్ర జలశక్తి కార్యదర్శికి లేఖ
- ట్రిబ్యునల్ తీర్పులను ఉల్లంఘిస్తోందని వాదన
- మరికొన్ని ప్రాజెక్టుల అంశాలు అజెండాలో చేర్చాలని విజ్ఞప్తి

02



## రైతులకు వాతావరణ శాఖ చల్లని కబురు

రాష్ట్రంలో భారీ వర్షాలకు అవకాశం

- జూలై 23-28 మధ్య విస్తారంగా వర్షాలు
- ఆలస్యంగా ఆశలు రేపుతున్న వానలు

.. వివరాలు 2లో



## స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం

- స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని ప్లాన్
- విద్యార్థి విభాగానికి కేటీఆర్, హరీశ్‌రావు ఆధ్వర్యంలో శిక్షణ
- జూలై 19న ఉప్పల్‌లో శిక్షణ కార్యక్రమాలు

02

## గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్

### మరణాలపై కేటీఆర్ ఆవేదన

- విషం కలిపిన ఆహారం పెడితే మౌనంగా ఉంటారా?
- సీఎంను ప్రశ్నించిన కేటీఆర్
- సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు
- జరుగుతున్న సంఘటనలకు రేవంత్ రెడ్డిదే పూర్తి బాధ్యత
- ప్రభుత్వ అమానవీయ పాలనకు నిదర్శనం: కేటీఆర్

02






## తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై కీలక ముందడుగు

- గవర్నర్ ఆమోదానికి ఆర్డినెన్స్
- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లకై సన్నాహాలు
- గవర్నర్ ఆమోదం తర్వాత ఆర్డినెన్స్ నోటిఫికేషన్ విడుదల

04


## మావోయిస్టులకు వ్యతిరేకంగా ప్రజా ఫ్రంట్ వాల్‌పోస్టర్లు

- కన్నాయిగూడెం అటవీ ప్రాంతంలో కలకలం
- ఆయుధాలు వీడాలని మావోయిస్టులకు విజ్ఞప్తి
- సిద్ధాంతం సామాన్యుడికి ఆశాకిరణంగా మారిందా?
- ములుగులో మావోయిస్టులకు వాల్‌పోస్టర్ల ప్రశ్న



2 లో

# తెలంగాణ జీనోమ్ వ్యాలీ దేశానికి వ్యాక్సిన్ రాజధాని



- $3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ఐకోర్ బయోలాజిక్స్ కొత్త యూనిట్ కు సీఎం శంకుస్థాపన
- దేశ వ్యాక్సిన్ ఉత్పత్తిలో 33% వాటా జీనోమ్ వ్యాలీదే
- పారిశ్రామిక విధానాలు, రాయితీలు, అనుమతుల్లో మెరుగుదల :సీఎం హామీ

02



## డిప్యూటీ సీఎంకి రూ. 25 కోట్ల పరువు నష్టం దావా హెచ్చరిక

- మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- లేదంటే క్రిమినల్ కేసులను ఎదుర్కోవాల్సి వస్తుంది
- ఈ మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లీగల్ నోటీసులు

02



## ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్

- బంద్ కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు
- ఫీజుల దోపిడీ అరికట్టాలి
- విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్

హైదరాబాద్, జూలై 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని.. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల

మిగతా 2 లో

# పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసరత్తు



తెలంగాణ బ్యూరో, జులై 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభం మొదలైంది. గత సంవత్సర కాలంగా పల్లెల్లో సర్పంచులు లేకపోవడంతో ప్రత్యేక అధికారులతో గ్రామాల పరిపాలనను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడెప్పుడు పంచాయతీ ఎన్నికలు అని ఆశావాహులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం మొదట ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుంది. ఈ మేరకు అధికారులకు ప్రభుత్వం సూచనలు కూడా చేసింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికల నిర్వాహణ ఉండటంతో అధికారులు ఆ విధంగా ముందుకు సాగుతున్నారు. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పోలింగ్ సిబ్బంది డేటాను సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది వివరాలను మరోసారి పరిశీలించాలని ఈ సందర్భంగా ఈసీ సూచించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలోని జిల్లా, రెవెన్యూ, డివిజన్, మండలం, పంచాయతీలతో పాటు వార్డుల సంఖ్య ఆధారంగా పూర్తి వివరాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ ఆదేశాలతో త్వరలోనే పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ సన్నద్ధం



హైదరాబాద్, జులై 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు గులాబీ పార్టీ సిద్ధమైంది. గత అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలైన బీఆర్ఎస్ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ స్థాయిలో గెలిచి సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా తమపై కాంగ్రెస్ చేసే వ్యతిరేక ప్రచారాలను తిప్పికొట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పార్టీ బలోపేతానికి సైతం కృషి చేస్తోంది. ఈ ప్రక్రియలో ముందుగా పార్టీకి చెందిన స్టూడెంట్ వింగ్ బలోపేతానికి గులాబీ అధిష్టానం ప్రయత్నిస్తున్నట్లు కన్పిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీన ఉప్పల్‌లోని ఒక ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ కీలక నేత హరీశ్‌రావు అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి కేటీఆర్, హరీశ్‌రావు స్పెషల్ క్లాసులు ఇవ్వనున్నారు. బీఆర్ఎస్‌వీని బలమైన విద్యార్థి సంఘంగా చేయాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## డిప్యూటీ సీఎంకి రూ. 25 కోట్ల పరువు నష్టం దావా హెచ్చరిక

హైదరాబాద్, జులై 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు సంబంధించిన అంశంపై తనపై వ్యాఖ్యలు చేసిన భట్టి విక్రమార్కపై లీగల్‌గా చర్యలు తీసుకునే క్రమంలో నోటీసులు పంపించారు రామచందర్‌రావు. తన అడ్వకేట్ విజయ్ కాంత్‌తో నోటీసుల పంపించారు రామచందర్‌రావు. బేషరుతగా మూడు రోజుల్లో భట్టి విక్రమార్క క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు రోజల్లో క్షమాపణ చెప్పని పక్షంలో రూ. 25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని నోటీసుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలని ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. దళితులు, గిరిజనులను వేధించిన వారికి బీజేపీ ఉన్నత పదవులు ఇస్తుందనే దానికి తెలంగాణ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకమే ఉదాహరణ అంటూ భట్టి విమర్శలు చేశారు. హెచ్‌సీయూలో రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావు కారణమంటూ వ్యాఖ్యానించారు. ఆయనకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవితో రివార్డు ఇచ్చారని. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకాన్ని పునరాలోచన చేయాలని వ్యాఖ్యానించారు.

## ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్

మొదటి పేజీ తరువాయి

నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం బంద్ పోస్టర్‌ను హిమాయత్ నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు.

**విద్యార్థి సంఘాల డిమాండ్స్**

- ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.
- విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి.
- ఖాళీగా ఉన్న టీచర్, MEO,DEO పోస్టులను భర్తీ చెయ్యాలి.
- ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలి.
- పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి.
- అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలి.
- బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి.
- విద్యార్థులకు RTCలో ఉచిత బస్ పాస్‌లు ఇవ్వాలి.
- NEP 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి.
- ఈ కార్యక్రమంలో AISF రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ , SFI రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు సహా పలువురు పాల్గొన్నారు.



## గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్



హైదరాబాద్, జులై 15 (తీన్మార్ న్యూస్): గురుకుల విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజనింగ్ సంఘటనలు, విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక్క సంవత్సర కాలంలో వేల మంది విద్యార్థులు కల్తీ ఆహారంతో ఫుడ్ పాయిజన్‌కు గురవడం, వంద మందికి పైగా విద్యార్థులు చనిపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. రాష్ట్ర సీఎం, విద్యాశాఖ మంత్రి అయిన రేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలు జరిగిన తరువాత కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం రేవంత్ నియంతృత్వ, అమానవీయ పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇంత మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా, ఆత్మహత్యలు చేసుకున్నా, మరణాల పాలయ్యినా రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం నేరపూరిత నిర్లక్ష్యమని తెలిపారు. గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చిన ప్రతిసారీ రాష్ట్ర మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని, ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం ఈ విషయం పట్టించుకోలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఒక్క సమీక్ష చేయడానికి కూడా సమయం కేటాయించలేక పోయారని తెలిపారు. పిల్లలు కలిగిన ఒక తండ్రిగా అడుగుతున్న ఈ అంశంలో ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం బదులు విషం పెడితే సీఎం ఊరుకుంటాడా? ఇదే పరిస్థితి సీఎం పిల్లలకు జరిగితే కూడా ఇలానే వదిలేస్తారా? దయచేసి ముఖ్యమంత్రి ఈ అంశాన్ని గంభీరంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మన కుటుంబ సభ్యులు, మీ కుటుంబ సభ్యులు నష్టపోతే మీరు ఊరుకుంటారా? మీ పిల్లలకు ప్రభుత్వం విషం కలిపిన ఆహారం పెడితే మౌనంగా ఉంటారా? అని ప్రశ్నించారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా బాధ్యత ఎవరిది? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గతంలో అన్నట్లే ఇప్పుడు ఎవరు బాధ్యులు? ఎవరిని ఉరి తీయాలో చెప్పాలని విమర్శించారు.

## తెలంగాణ జీనోమ్ వ్యాలీ దేశానికి వ్యాక్సిన్ రాజధాని



మేడ్చల్ మల్కాజ్, జులై 15 (తీన్మార్ న్యూస్): దేశంలోనే వ్యాక్సిన్ ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కోవిడ్ వైరస్ ప్రపంచాన్ని భయపెడుతున్న సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సిన్ లు తయారు చేశామని ఇక్కడి నుంచే ప్రపంచ దేసాలకు వ్యాక్సిన్ లు సరఫరా చేయగలిగామన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జీనోమ్ వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ కొత్త యూనిట్ కు భూమిపూజ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే ఒక గుర్తింపును తీసుకువచ్చాయన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమిని సాధించడమే తమ లక్ష్యం అని అందులో భాగంగా తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ ను ఈ ఏడాది డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నామని చెప్పారు. భారత ప్రభుత్వం ముందుంచుకున్న లక్ష్యం 30 ట్రిలియన్ ఎకానమీకి తమ వంతు తోడ్పాటును అందిస్తామన్నారు.

ఈ లక్ష్యాలకు అనుగుణంగా పాలసీలు, అనుమతులు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాలు మారినా పరిశ్రమల ఏర్పాటుకు పాలసీలు, రాయితీలు, అనుమతలు విషయంలో విధానపరమైన నిర్ణయాలను మెరుగు పరుచుకుంటూ ముందుకు వెళ్లామే తప్ప ఎక్కడా పరిశ్రమలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు లేవన్నారు. ఇప్పుడు మా ప్రభుత్వం మరింత మెరుగైన పారిశ్రామిక విధానాలను తీసుకువచ్చి పెట్టుబడులను ఆకర్షించాలని ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈ 18 నెలల కాలంలో మా ప్రభుత్వం రూ. 3 లక్షల 28 వేల కోట్ల పెట్టుబడుని తెలంగాణకు ఆకర్షించగలిగామన్నారు. తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా ప్రపంచ స్థాయి పరిశ్రమలకు ఆకర్షించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా 'ప్రజా ఫ్రంట్' వాల్‌పోస్టర్లు



ములుగు, జూలై 15 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగుడెం మండలంలోని గుత్తికొయ గూడాల్లో మావోయిస్టులకు వ్యతిరేకంగా అనూహ్యంగా వాల్ పోస్టర్లు కనిపించి స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజా ఫ్రంట్ పేరిట వెలుసిన ఈ పోస్టర్లు మావోయిస్టుల తీరుపై విమర్శలు గుప్పిస్తూ, వారికి మార్గదర్శనం చేసేలా ఉన్నాయి. ఈ పోస్టర్లలో మావోయిస్టు సిద్ధాంతాన్ని సూటిగా ప్రశ్నిస్తూ సిద్ధాంతం కోసం అడవిలోకి వెళ్లిన అన్నల్లారా.. అక్కల్లారా.. మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యుడికి ఎప్పుడైనా ఆశాకిరణంగా మారిందా? అని ప్రశ్నించారు. అంతేగాక, నాలుగు దశాబ్దాలుగా సాగుతున్న ఆ ఉద్యమ మార్గం ప్రజల్లో ఆదరణ కోల్పోయి బీడుబూమిలా మారిపోయిందని వాఖ్యానించారు. మావోయిస్టు అగ్రనాయకులకు ప్రత్యేకంగా సందేశం ఇచ్చిన పోస్టర్లలో ఇకనైనా కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి, మారిన కాలానికి అనుగుణంగా ప్రజల జీవన విధానంలో భాగస్వాములు కండి అంటూ విజ్ఞప్తి చేశారు. ఆయుధాల మార్గాన్ని విసర్జించి ప్రజాస్వామ్య మార్గాన్ని అవలంబించాలన్న పిలుపు ఇందులో ప్రధానంగా ఉంది. ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే ముద్దు అంటూ స్పష్టమైన సందేశాన్ని ఈ పోస్టర్లు ఇచ్చాయి. మేధస్సును ప్రజల అభివృద్ధికి వినియోగించుకోవాలని, గెరిల్లా జీవితాన్ని వీడి మౌలిక సమాజంలో విలీనం కావాలని సూచించాయి. ఈ పోస్టర్లు ఎవరివల్ల వెలిసాయి.. నిజంగానే ప్రజా ఫ్రంట్ అనే వేదిక ఉందా.. లేదా.. ఇది ప్రభుత్వ అనుబంధ సంస్థల కృషా ఫలితమా.. అనే అంశాలపై ఇంకా స్పష్టత లేదు. అయితే ములుగు జిల్లాలో మావోయిస్టు గతి, గ్రామీణ ప్రజల ఆత్మస్థితి పట్ల కొనసాగుతున్న చర్చల మధ్య ఈ పోస్టర్లు కొత్త కోణాన్ని తెరపైకి తీసుకువచ్చాయి.

## కవితకు మంత్రి పదవి ఆఫర్..?

తెలంగాణ బ్యూరో, జూలై 15 (తీన్మార్ న్యూస్): కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి - కవితకు మధ్య అనధికారిక ఒప్పందం నడుస్తోందన్నారు. ఇటీవల ముగ్గురు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు.. కవితకు సైతం ఆ అవకాశం వచ్చిందని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలే చెప్పాలని ప్రశ్నించారు. అగ్రకులాల వాళ్లంతా ఏకమై బీసీలపై దాడి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీసీలంతా ఏకమైతే అగ్రకులాలు పత్తా లేకుండా పోతాయని చెప్పారు. బీసీలందరూ ఏకమై రాజకీయ పార్టీగా ముందుకొస్తామని మల్లన్న తెలిపారు. రాష్ట్రంలో బీసీలు అధికారాన్ని చేపట్టడం ఖాయమని తెలిపారు. రాష్ట్రంలో బీసీలంతా ఒకవైపు... కల్వకుంట్ల కుటుంబం మరోవైపు అని అన్నారు. తన మీద మనుషులను ఉసిగొలిపి తనపై కవిత హత్యాయత్నం చేశారని మల్లన్న ఆరోపించారు. తన మీద, తన కార్యాలయం మీద దాడి చేసిన సుజిత్ రావు కవిత బంధువేనని చెప్పారు. తనపై జరిగిన దాడిని బీఆర్ఎస్ నేతలు కూడా స్వాగతించలేదని మల్లన్న చెప్పారు. కానీ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి కవితకు సపోర్ట్‌గా నిలిచారని విమర్శించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి - కవితకు మధ్య అనధికారిక ఒప్పందం నడుస్తోందన్నారు. ఇటీవల ముగ్గురు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు.. కవితకు సైతం ఆ అవకాశం వచ్చిందని.. ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలే చెప్పాలని ప్రశ్నించారు. అగ్రకులాల వాళ్లంతా ఏకమై బీసీలపై దాడి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీసీలంతా ఏకమైతే అగ్రకులాలు పత్తా లేకుండా పోతాయని చెప్పారు.

## రైతులకు వాతావరణ శాఖ చల్లని కబురు

తెలంగాణ బ్యూరో, జూలై 15 (తీన్మార్ న్యూస్): వాతావరణ శాఖ రైతులకు చల్లని కబురు చెప్పింది. వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం ఋతుపవనాలు ముందే వచ్చినప్పటికీ జూన్ ,జూలై నెలల్లో వర్షాలు ఎక్కువగా లేవు. దీంతో పెట్టిన విత్తనాలు మొలకెత్తక రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. కాగా రానున్న 5 రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ, తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేస్తోంది. ఐతే వర్షాలు లేకపోయినా ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా నదులు , వాగులు పొంగిపొర్లుతున్నాయి. తెలంగాణలో ప్రవహించే కృష్ణ, గోదావరి, తుంగభద్రలకు వరద ప్రవాహం ఎక్కువ కావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు అధికారులు. హైదరాబాదు తో పాటు తెలంగాణ జిల్లాలలోనీ వివిధ ప్రాంతాల్లో బలమైన ఉరుములు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు విస్తారంగా కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే.. జూలై 23-28 మధ్య.. వరుసగా అల్పపీడనాలు కారణంగా, ఉత్తర, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాల్లో ముసురుతో విస్తారంగా భారీ వర్షాలు కురుస్తాయని, హైదరాబాద్ లో కూడా మోస్తరు నుంచి భారీ వరాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వాతావరణ శాఖ రైతులకు చల్లని కబురు చెప్పింది. వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం ఋతుపవనాలు ముందే వచ్చినప్పటికీ జూన్ ,జూలై నెలల్లో వర్షాలు ఎక్కువగా లేవు. దీంతో పెట్టిన విత్తనాలు మొలకెత్తక రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. కాగా రానున్న 5 రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ, తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేస్తోంది.

## బనకచర్ల ప్రాజెక్టుపై చర్చకు తెలంగాణ తీవ్ర అభ్యంతరం

హైదరాబాద్, జులై 15 (తీన్మార్ న్యూస్): రాష్ట్రాల మధ్య జల వివాదాలపై చర్చించేందుకు కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ (బుధవారం) రోజున ఢిల్లీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బనకచర్లను ఎజెండాగా చేర్చడంపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బనకచర్లపై చర్చించాల్సిన అవసరం ఏమాత్రం లేదని, వెంటనే ఆ ఎజెండాను సవరించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ సీఎస్ రామకృష్ణారావు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి మంగళవారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఉన్న అభ్యంతరాలు అన్నింటినీ ప్రభుత్వం లేఖలో ప్రస్తావించింది. కృష్ణాపై పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, నీటి కేటాయింపులు, గతంలో కేంద్రం ఇచ్చిన హామీ ప్రకారం పాలమూరు, డిండి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడం, తుమ్మడిహెట్టి వద్ద నిర్మించిన ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీల నీటి కేటాయింపుతో పాటు ఏఐబీపీ సాయం, ఇచ్చంపల్లి వద్ద 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మాణం తదితర అంశాలతో కూడిన ఎజెండా ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పంపించింది.

బనకచర్లపై జీఆర్ఎంబీ, సీడబ్ల్యూసీ, ఈఏసీ తీవ్ర అభ్యంతరాలు తెలిపాయని, ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని పేర్కొంది. చట్టాలను, ట్రిబ్యునల్ తీర్పులన్నీ ఉల్లంఘించే బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించాల్సిన అవసరం లేదనే వాదనను ఈ లేఖలో ప్రస్తావించింది. ఇలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తాయని లేఖలో ప్రస్తావించింది. ఇప్పటికే ఏపీ సమర్పించిన ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ ను కేంద్ర పర్యావరణ శాఖ పరిధిలోని ఈఏసీ తిరస్కరించిన విషయాన్ని ఈ లేఖలో ఉటంకించింది. కేంద్ర జల సంఘం కూడా ప్రీ- ఫీజిబులిటీ రిపోర్టును తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. డీపీఆర్ సమర్పించకుండా, టెండర్లు పిలవకుండా ఏపీని అడ్డుకోవాలని కోరారు. రెండు రాష్ట్రాల సీఎంల సమావేశంలో గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చను వాయిదా వేయాలని, తెలంగాణ ప్రభుత్వం పంపించిన ప్రతిపాదనలను అజెండాలో చేర్చాలని లేఖలో విజ్ఞప్తి చేసింది.

## భూమికి తిరిగి వచ్చిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా

న్యూ ఢిల్లీ, జులై 15 (తీన్మార్ న్యూస్): అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల చారిత్రాత్మక మిషన్ తర్వాత భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మరియు ఆక్సియం-4 మిషన్‌లోని మరో ముగ్గురు సిబ్బంది సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాలిఫోర్నియాలోని శాన్ డియాగో తీరంలో పసిఫిక్ మహాసముద్రంలో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక కూలిపోయింది. భూమి గురుత్వాకర్షణకు అనుగుణంగా సిబ్బంది ఇప్పుడు ఏడు రోజుల పునరావాస కార్యక్రమంలో పాల్గొంటారు. గత నెల 25న డ్రాగన్ స్పేస్ క్యాప్సూల్‌ను మోసుకెళ్లే ఫాల్కన్-9 రాకెట్ ఫ్లోరిడా నుండి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వైపు దూసుకెళ్లడంతో ఆక్సియం-4 మిషన్ అంతరిక్ష యాత్ర ప్రారంభమైంది. గ్రూప్ కెప్టెన్ శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంను సందర్శించిన మొదటి భారతీయుడు మరియు 1984లో అంతరిక్షంలోకి వెళ్ళిన వింగ్ కమాండర్ రాకేష్ శర్మ తర్వాత రెండవ భారతీయ వ్యోమగామి. %×ూా%లో తన బస సమయంలో, మిస్టర్ శుక్లా భారతదేశానికి సంబంధించిన ఏడు మైక్రోగ్రావిటీ ప్రయోగాలను నిర్వహించారు. భవిష్యత్ గ్రహ మిషన్లు మరియు దీర్ఘకాలిక అంతరిక్ష నివాసం కోసం కీలకమైన డేటాను రూపొందించడానికి ఈ ప్రయోగాలు రూపొందించబడ్డాయి. ఆదివారం, నాసా యొక్క ఎక్స్‌పెడిషన్ క్రూ ఆక్సియం-4 సిబ్బంది కోసం ఒక సాంప్రదాయ వేడుకను నిర్వహించింది. వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతూ, మిస్టర్ శుక్లా తన అంతరిక్ష ప్రయాణాన్ని నిజంగా అద్భుతమైనదిగా అభివర్ణించారు.

ఆకాశ్ గంగా అని పిలువబడే ఈ మిషన్, ఆక్సియమ్ స్పేస్, యుఎస్ అంతరిక్ష సంస్థ నాసా మరియు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మధ్య సహకార ప్రయత్నం.

## కెప్టెన్ శుభాంశు శుక్లాకి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, జులై 15 (తీన్మార్ న్యూస్): అంతరిక్షంలో సాహసోపేతమైన, చారిత్రాత్మక మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసుకుని భూమికి సురక్షితంగా తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించడం భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. శుభాంశు ప్రదర్శించిన ధైర్యం, అంకితభావం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తారని అభినందించారు. పైలట్ శుభాంశు భవిష్యత్తులో మరిన్ని విజయాలను అందుకోవాలని, దేశానికి మరింత సేవ చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. కాగా, రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మంగళవారం భూమికి తిరిగి వచ్చారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### సిహెచ్ సి, పీహెచ్సీలను తనిఖీ చేసిన కలెక్టర్

హనుమకొండ జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): కమలాపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు



డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు. కమలాపూర్ లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ దయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వడ్డీ రాయితీ పొందిన స్వయం సహాయక సంఘాల మహిళలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా లోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 -2024 నకు గాను పొందిన రూ. 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకు రూ. 8.97 కోట్ల రూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ. 1.91 కోట్ల రూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

### చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్

### అదనపు కలెక్టర్ లతో వీసీ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ



ములుగు జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు. మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన



మహబూబాబాద్ జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుబ్బగూడం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లోని దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### సీసీఎల్ ఏ కమిషనర్ లోకేష్ కుమార్



జనగామ జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను అతి త్వరగా పరిష్కరించాలని CCLA కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )లతో CCLA కమిషనర్ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు ల పురోగతి పైన సమీక్షించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తు లకు సంబందించిన క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేయాలన్నారు. సరిపడు సిబ్బంది ని నియమించుకొని యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాల న్నారు. సాధ్యమైనంత వరకు అన్ని దరఖాస్తులను పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించా లన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లతో, అన్ని మండలాల తహసీల్దార్ లతో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ గూగుల్ మీటింగ్ ద్వారా మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత గడువులో దరఖాస్తుల పరిష్కారం పూర్తి కావాలన్నారు. వీసీ అనంతరం అదనపు కలెక్టర్ బచ్చన్నపేట తహసీల్దార్ కార్యాలయన్ని సందర్శించి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఇప్పటివరకు ఎన్ని పరిష్కరించారు,ఏ విధంగా పరిశీలిస్తున్నారు. తదితర అంశాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకొని తగు సూచనలను జారీ చేసారు. వీసీ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరెట్ AO శ్రీకాంత్ పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా, జులై 15 (తీన్మార్ న్యూస్): నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణా పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మిల్స్ గ్రౌండ్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలో డిజైన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫినిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన సిబ్బందిని వనరులను వియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్, జూలై 15 (తీన్మార్ న్యూస్): పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై మెండుగా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో జరిగి బోనాల పండుగకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మ వారి చల్లని దీవెనలతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ఆయన అమ్మ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ప్రశాంత్, నాయకులు జేసిఆర్ , శివప్రసాద్ రెడ్డి, సిరిగిరి మురలీధర్, అనుప ఆంజనేయులు, చర్ల శ్రీనివాసులు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రత్యూష కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్, జూలై 15 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ హసన్పర్తి ప్రాంతానికి చెందిన డాక్టర్ ప్రత్యూష తన నివాసంలో ఆత్మహత్య చేసుకుని మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు డాక్టర్ ప్రత్యూష ఉరి వేసుకోవడానికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని తప్పు చేసిన వారి శిక్షించే వరకు చట్టరీత్యా అన్ని విధాలుగా నా సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి మనోధైర్యం కల్పించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళలో ఎంపికైన వారికి నియామక పత్రాలు

మహబూబాబాద్ జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ కంపెనీలో ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 02.07.2025 న నిర్వహించిన జాబ్ మేళాలో (52) మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో (23) మంది ఎంపికయ్యారని జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నేడు అనగా మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి శాఖ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ, జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ ముఖ్య అతిదిగా విచ్చేసి నియామక పత్రాలను అందజేశారు. శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎంపికైన వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెని జిల్లా మేనేజర్ మమత, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండను నంబర్ వన్‌గా నిలపాలి

ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

## నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్, జూలై 15:** నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధిపై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు.. హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు




గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్, జూలై 15:** తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

## శ్రీధర్ బాబుతో ఫ్రాన్స్ కాన్సూల్ జనరల్ భేటీ

**హైదరాబాద్, జూలై 15:** బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంగళవారం బెంగళూరులోని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్, అడ్మినిస్ట్రేటర్ ఆఫ్ ది స్టేట్ మార్క్ లామీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో తెలంగాణ - ఫ్రాన్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు సహా ఇరుపక్షాల మధ్య సహకారాన్ని పెంపొందించడం, వివిధ రంగాల్లో భాగస్వామ్య అవకాశాలపై చర్చించారు. టీ-జీఐఐసీ ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## గగన్‌యాన్‌కు శుభాంశు శుక్లా అనుభవం జోడింపు

ఇస్రో సంస్థ వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై15:** యాక్సియం-4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఐఎస్ఎస్ వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చారు. 18 రోజుల పాటు ఆయన అంతరిక్షంలో గడిపారు. దీనిపై భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో స్పందించింది. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో శుక్లా సొంతం చేసుకున్న అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు ఎంతో కీలకం కానుందని ఇస్రో స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ ఎం దేశాయ్ అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ.. ఈ యాత్ర విజయంతో రోదసిరంగంలో భారత్ శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకుంది. ఇది యావత్ ప్రపంచానికి గర్వకారణం. ఈ క్షణం భారత్‌కు మాత్రం అత్యంత ప్రత్యేకమైనదని హర్షం వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. భారత అంతరిక్ష కార్యక్రమాల్లో ఇది కీలకం కానుంది. ఈ క్రమంలో చేపడుతున్న పరీక్షలు విజయవంతం అవుతున్నాయి. ఈ గగన్‌యాన్ ప్రాజెక్టు ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది. గగన్‌యాన్ యాత్రను 2027 తొలి త్రైమాసికంలో చేపట్టే అవకాశాలు ఉన్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఇటీవల వెల్లడించారు.రోదసిలో 18 రోజులు గడిపి, మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించిన శుక్లా బృందం.. మంగళవారం మధ్యాహ్నం 3.01కి కాలిఫోర్నియా సముద్ర తీరంలో దిగింది. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ పేర్కొన్నారు.

## మంత్రి జూపల్లిని కలిసిన నిథమ్ డైరెక్టర్



**హైదరాబాద్, జూలై 15 :** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ- మేనేజ్‌మెంట్ నిథమ్ డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వెంకట రమణ. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## 23న విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాల పిలుపు




**హైదరాబాద్, జూలై 15:** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు- వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యాసంస్థల బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను హిమాయత్‌నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి అనిల్, జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఏఐడిఎస్ఓ నేత నితీష్, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ ,కిరణ్ పిడిఎస్‌యు నాయకులు హరీశ్ నవీన్,శ్రీను,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు. ప్రైవేటు- ,కార్పొరేటు- విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని, ఖాళీగా ఉన్న టీ-చర్, ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని, విద్యార్థులకు ఆర్‌టిసిలో ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని సమావేశం డిమాండ్ చేసింది.

# రక్తదానం చేయండి జీవితాలను కాపాడండి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): యువత రక్తదానం ను ఆదర్శంగా తీసుకొని రక్తదానం చేసి జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు నేతృత్వంలో జిల్లా రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కొత్తగూడెం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత రక్త పరీక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్ష శిబిరంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రజలు తమ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. దీని ద్వారా అత్యవసర సందర్భాల్లో రక్తదానం చేసేందుకు సులభంగా ఉంటుందని, అత్యవసర సమయంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ని ఉపయోగించుకొని తమ యొక్క బ్లడ్ గ్రూపు వివరాలను తెలుసుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత రక్తదానం కార్యక్రమం ఆదర్శంగా తీసుకొని ఆపద కాలంలో రక్తదానం చేసి జీవితాలను నిలబెట్టాలని కలెక్టర్ కోరారు. ఈ రక్త పరీక్ష తేదీ కేంద్రంలో తాను కూడా రక్తపరీక్ష చేయించుకున్నానని అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నానని కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత రక్త పరీక్ష శిబిరం ద్వారా తమ బ్లడ్ గ్రూపు ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలా తెలుసుకోవడం ద్వారా ఎదుటి వ్యక్తికి సహాయం చేయడమే కాకుండా తన యొక్క బ్లడ్ గ్రూప్ పై అవగాహన ఉండటం స్వీయ సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ యొక్క బ్లడ్ గ్రూప్ సంబంధిత వివరాలను తప్పనిసరిగా తెలుసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరమణ,మనోహర్, వెంకట పుల్లయ్య, డీఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, ఆటో డ్రైవర్లు మరియు కార్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మహర్దశ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 15 (తీన్మార్ న్యూస్): డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులకు, మౌలిక సదుపాయాల కోసం జిల్లాలో ఉన్నటువంటి 14 జూనియర్ కళాశాలకు 3,31,15,000 విడుదల చేరడం జరిగింది. అదేవిధంగా ప్రతి కళాశాలకు 10000 చొప్పున క్రీడా సామాగ్రి కొనుగోలు కోసం మరియు కళాశాల మెయింటినెన్స్ కోసం 14 కళాశాల గాను 316,000 రిలీజ్ చేయడం జరిగింది ఈ విషయమై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు తెలియజేశారు ఇట్టి సమాచారాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వారు హర్ష వ్యక్తం చేశారు.


## సిఎం సహాయనిది చెక్కు పంపిణీ



హుజూర్ నగర్, జూలై 15 (తీన్మార్ న్యూస్): హుజూర్ నగర్ పట్టణం 11వ వార్డుకు చెందిన చడపంగు ఏసు పాదం కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం అప్లికేషన్ పెట్టుకోగా వారికి అభివృద్ధి ప్రదాత నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి 22,500 రూపాయలు మంజూరు చేయించగా ఈరోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు, చెక్కును అందజేయడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రజా సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తూ, ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భారతదేశ చరిత్రలోనే ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో చేయూతనందించి వారిని అభివృద్ధి పథంలో నడిపించాలని ఉద్దేశంతో బృహత్తరమైన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీ, పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికే సాధ్యమైందని, ఇంతటి గొప్ప ఆలోచన చేసి ప్రతి పేద వాడి కడుపు నింపి వారి ఆకలి తీర్చి ప్రతి కుటుంబంలో సంతోషాన్ని నింపారని ఈ సందర్భంగా తెలియజేసినారు. చెక్కు పంపిణీ చేసిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కస్తాల సైదులు, యువ నాయకులు కస్తాల దిల్, 11వ వార్డు సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి రాము, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్లపై కీలక ముందడుగు

తెలంగాణ బ్యూరో, జులై 15 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్డినెన్స్‌ను తెలంగాణ సర్కార్‌కు గవర్నర్ వద్దకు పంపింది. ఈ మేరకు పంచాయతీరాజ్ చట్టం -2018లోని సెక్షన్ 285(%ూ%)కు సవరణ చేస్తూ ఆర్డినెన్స్ ముసాయిదాను ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖ సిద్ధం చేసింది. గవర్నర్ ఆమోదం పొందగానే ఆర్డినెన్స్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఆ వెంటనే స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఖరారు కోసం ఇప్పటికే ఉభయసభలు ఆమోదించిన బిల్లు, కులగణన సర్వే ఎంపిరికల్ డేటా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇస్తుంది. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టు పెట్టిన డెడ్ లైన్ దగ్గర పడుతుండటంతో వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నది. ఇదిలా ఉంటే స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ఇటీవల కేబినెట్ నిర్ణయించింది.




# బీసీ రిజర్వేషన్లు.. స్థానిక సమరం!

బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల చుట్టూ ఇప్పుడు తెలంగాణ రాజకీయం కేంద్రీకృతం అయ్యింది. ఈ వ్యవహారంలో అధికార కాంగ్రెస్ రెండాకులు ఎక్కువే చదివింది. రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని కులగణన చేపట్టిన, బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ ప్రతిపాదించింది. బిసిల ఉద్యమాన్ని నెత్తికెత్తుకునే క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. ఎందుకంటే పదేళ్లు అధికారంలో ఉండగా ఏనాడు కనిపించని నినాదం కాంగ్రెస్ రాగానే అందుకుంటే ఫలితం ఇవ్వలేదు. ఇది కేవలం రాజకీయ ఎత్తుగడగా ప్రజలకుకూడా అర్థం అయ్యింది. మొత్తంగా ఇప్పుడు బిసి రిజర్వేషన్ల పేటెంట్ కాంగ్రెస్ దక్కించుకుంది. దీనిని ప్రధాన ఎజెండగా చేసుకుని అడుగులు వేస్తోంది. విపక్ష పార్టీలకు సవాళ్లు విసురుతోంది. అయితే స్థానిక ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. సెప్టెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు రిజర్వేషన్ల అమలు లో వేగం పెంచింది. ఇటీవలే కేబినేట్‌లో ఆర్డనెన్స్ తెచ్చేందుకు ఆమోదించింది. కొత్తగా రేషన్‌కార్డులు జారీ ప్రక్రియను వేగం చేసింది. అలాగే సన్నబియ్యం, రైతుభరోసా వంటి కార్యక్రమాలు చేసింది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేయడంతో అందరి దృష్టి స్థానిక సంస్థలపై పడింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి సంవత్సరన్నరపైగా కావడం, పరిషత్‌ల గడువు ముగిసి సంవత్సరం పూర్తవుతుండటంతో ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే సందేహాలు అందరిలో నెలకొన్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థలు ప్రత్యేక అధికారుల పాలనలో ఉండి, నిధులు రాక అభివృద్ధి కుంటుపడింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే రిజర్వేషన్లు 50 శాతానికి లోబడి ఉండాలనే కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు ఆలస్యమవుతూ వచ్చింది. అయితే తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇస్తుండటం తో ఇప్పుడు అదే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబించాలని భావిస్తోంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారవుతున్నట్లు తెలుస్తుండగా, రేపో.. మాపో ఆర్డినెన్స్ వచ్చే అవకాశం ఉంది. హైకోర్టు ఇప్పటికే ఎన్నికలను పూర్తి చేయడానికి మూడు నెలల గడువు ఇవ్వగా.. ఆ లోపే పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ప్రస్తుతానికి పంచాయతీలకంటే ముందు పరిషత్ ఎన్నికలే నిర్వహిస్తారనే సంకేతాలు వెలువడుతున్నాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. ఇప్పటికే ఓటర్ జాబితా సిద్ధం కాగా.. కావాల్సిన బ్యాలెట్ బాక్సులు, సామగ్రి, ప్రింటింగ్ కూడా అధికారులు పూర్తిచేసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అప్పుడు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా.. మెజారిటీ స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంది. ఇకపోతే బీసీ రిజర్వేషన్ల విషయంలో తన నిబద్ధతను ప్రశ్నించే నైతిక హక్కు ప్రతిపక్షాలకు లేదని అధికార కాంగ్రెస్ ఇప్పటికే ఎదురుదాడి ప్రారంభించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసమే ఇంత కాలం స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేశామని అంటున్నారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఎవరైనా కోర్టుకు వెళ్తే.. వాదించడానికి ఢిల్లీ నుంచి ఉద్ధండులైన న్యాయవాదులను నియమిస్తామని సిఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కాగితం పెట్టిన వాళ్లని, పెట్టించిన వాళ్లని సామాజిక బహిష్కరణ చేస్తామని ప్రకటించాలని బీసీ నేతలకు పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపైన కాంగ్రెస్ ఎంపీలతోపాటు ఇండియా కూటమి ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని, అన్ని రాష్ట్రాల్లో రిజర్వేషన్లు అమలైతేనే నిజమైన విజయమని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లే ప్రధాన ఎజెండా కావాలని ఆకాంక్షించారు. అంటే మొత్తంగా మెజార్టీ ప్రజలను తమ బుట్టలో వేసుకోవడానికి కాంగ్రెస్ ఎత్తుగడలు వేసిందనే చెప్పాలి. ఇకపోతే బీసీ రిజర్వేషన్లపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని సీఎం రేవంత్ రెడ్డి సహా పార్టీ నేతలు విమర్శించారు. బీసీ బిల్లులను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య ఈ రిజర్వేషన్లను సాధించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాని మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉండి ఉంటే.. 48 గంటల్లో తాను రిజర్వేషన్ల ను సాధించుకువచ్చేవారమని అంటున్నారు. రిజర్వేషన్ల అంశంపై మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ కేంద్ర మంత్రులు ప్రశ్నించాలని, బీజేపీ నాయకులు తమ నిబద్ధతను చాటుకోవాలని సవాళ్లు విసురు తున్నారు. ఓ రకంగా బిజెపిని ఇరుకున పెట్టాలన్న ఎత్తుగడతో ఇదంతా చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచొద్దని పంచాయతీరాజ్ చట్టం చేసిందని కూడా బిఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తున్నారు. కవిత ఆనాడు ఎందుకు ఉద్యమించలేదని నిలదీస్తున్నారు. ఆ చట్టంలో పేర్కొన్న 50 శాతం నిబంధనను సవరిస్తూ తాము ఇప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తున్నామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తాపత్రయం పడుతున్నది తామేనని అంటున్నారు. వంద ఏండ్ల బీసీల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చిందని, బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమమని అభివర్ణించారు. ఆనాడు దళితులు, వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చారని గుర్తు చేశారు. కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించామని, ఏడాది లో పూర్తి పారదర్శకంగా, పక్కాగా కులగణన పూర్తి చేశామని ప్రకటించారు. ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించుకున్నామని, అసెంబ్లీతోపాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకున్నామని వివరించారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహించామని ప్రకటిచుకున్నారు. వ్యక్తులు స్వయంగా తమ వివరాలను డిక్లేర్ చేశారని, కులగణన డేటాను 100 శాతం డిజిటలైజేషన్ చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎవరూ చాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటాను భద్రపరిచామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ కులగణన ఒక బెస్ట్ మోడల్ అని పేర్కొంటున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించలేదని ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి వివిధ పథకాలతో పాటు, బిసి రిజర్వేషన్ల అమలుపైనే కాంగ్రెస్ ఎజెండా సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో క్లీన్ స్వీప్ దిశగా వ్యూహాత్మకంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపిలు దీనిని అధిగమించి ఎలా సాగుతారన్నది చూడాలి.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

- ముంబైలో షోరూమ్ ప్రారంభం
- పాల్గొన్న సీఎం ఫడ్నవీస్



**ముంబై, జూలై 15:** టెస్లా కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15 లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై'ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

- జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఏపీ ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం




**న్యూఢిల్లీ/హైదరాబాద్, జూలై 15:** ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ.. కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సీఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఏపీ మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజల వివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఏపీ సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డితో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# స్త్రీజనోద్ధరణ పోరాట యోధురాలు

## నేడు దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి

**హైదరాబాద్, జూలై 15:** తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తుల్లో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాటవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు. అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి



భిన్నంగా మేము మావాళ్లు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, ఆస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు. ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

## ఆహారం తింటున్నప్పుడు చెమట పడుతుందా?

# బీ కేర్ ఫుల్.!



చాలా మంది తినేటప్పుడు చెమటతో తడిసిపోతారు. వారి ముఖం నుండి చెమట చుక్కలు కారుతుంటాయి. దీనితో పాటు, ముఖం ఎర్రగా మారుతుంది. ఈ సమస్య కొంతమందిలో ఎక్కువగా కనిపిస్తుంది. మీరు కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొంటుంటే, అది ఫ్రేయ్ సిండ్రోమ్‌కు సంకేతం. ఇది ఒక వ్యాధి. అయితే, ఫ్రేయ్ సిండ్రోమ్ వ్యాధి ఎందుకు వస్తుంది? దీనిని ఎలా నివారించాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

ఫ్రేయ్ సిండ్రోమ్ అనేది అరుదైన నాడీ సంబంధిత వ్యాధి. ఈ సమస్య ఉన్నవారికి ఆహారం తినేటప్పుడు వారి బుగ్గలు, చెవుల దగ్గర చెమట పడుతుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే , ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులు ఆహారం గురించి ఆలోచించినప్పుడు కూడా చెమట పడుతుంది. అయితే, శరీరంలో కేవలం ముఖంలోని ఒక భాగానికి మాత్రమే చెమట పడుతుంది. పరోటిడ్ గ్రంథి శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తులలో ఈ సమస్య తరచుగా సంభవిస్తుంది. ఈ గ్రంథులు చెవి కింద, ముందు ఉంటాయి. ఇవి లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఆహారాన్ని జీర్ణం చేయడానికి కూడా ఇవి అవసరం.

నిపుణుల అభిప్రాయం ప్రకారం, లాలాజల గ్రంథి శస్త్రచికిత్స సమయంలో నరాలు తెగిపోయినప్పుడు లేదా దెబ్బతిన్నప్పుడు అవి తప్పు మార్గంలో తిరిగి కనెక్ట్ అవుతాయి. ఫలితంగా, మీరు తినేటప్పుడు లాలాజలానికి బదులుగా చెమట బయటకు వస్తుంది. ఇలా తినేటప్పుడు చెమట బయటకు రావడాన్ని ఫ్రే సిండ్రోమ్ లక్షణం అంటారు. ఈ సిండ్రోమ్ లక్షణాలు సాధారణంగా శస్త్రచికిత్స తర్వాత 6 నెలల నుండి 1 సంవత్సరం మధ్య కనిపిస్తాయి. ఫ్రే సిండ్రోమ్‌కు శాశ్వత నివారణ లేదు. కానీ లక్షణాలను తగ్గించవచ్చు. బొటాక్స్ ఇంజెక్షన్ దీనిని నియంత్రించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఇది తాత్కాలికంగా చెమట గ్రంథులను మూసివేస్తుంది. దీని ప్రభావం 9-12 నెలల పాటు ఉంటుంది.



ఈ వ్యాధికి మందులతో కూడా చికిత్స చేస్తారు. ఇతర చికిత్సలు పని చేయకపోతే, కొన్ని నరాలను కత్తిరించడానికి శస్త్రచికిత్స చేస్తారు. ఇది అరుదైన సందర్భాల్లో జరుగుతుంది. ఈ వ్యాధి శారీరకంగా ప్రమాదకరం కాదు. కానీ సామాజికంగా కలవరపెడుతుంది. తరచుగా చెమట పట్టడం ఇబ్బంది. ఆందోళనకు కారణమవుతుంది. ఈ లక్షణాలు మీలో ఉంటే ఖచ్చితంగా డాక్టర్ లేదా మానసిక ఆరోగ్య నిపుణుడి సహాయం తీసుకోండి.

# రోజూ ఈ 3 సూపర్ ఫ్రూట్స్ తింటే.. రోగాలు పరార్..!



శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షించడానికి, వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడానికి, బలమైన రోగనిరోధక వ్యవస్థ చాలా ముఖ్యం. ఇది మన శరీరానికి ఒక కవచంలా పనిచేస్తుంది. ఇది సూక్ష్మక్రిములు మనకు హాని కలిగించకుండా నిరోధిస్తుంది. ఇన్ఫెక్షన్ విషయంలో శరీరం వేగంగా కోలుకోవడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి, మనం విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మీ రోగనిరోధక శక్తిని పెంచడంలో మీకు సహాయపడే అటువంటి మూడు పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**నారింజ పండ్లు**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరం. శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇందులో %డీ1, దీ%9, పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటాయి. అందువల్ల, నారింజ పండ్లు తీసుకోవడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**బ్లూబెర్రీస్**

బ్లూబెర్రీస్ విటమిన్ సి కి గొప్ప మూలం. అలాగే ఫ్లేవనాయిడ్లు వంటి యాంటీఆక్సిడెంట్లు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. రోగనిరోధక పనితీరును పెంచుతాయి. బ్లూబెర్రీస్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ఇది వృద్ధాప్యాన్ని కూడా నెమ్మదిస్తుంది.

**కివి**

కివి విటమిన్ సి కి మంచి మూలం. ఇందులో విటమిన్ కె, ఇ, ఫోలేట్ కూడా ఉంటాయి. కాబట్టి కివి మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడుతుంది.



# టీ ప్రియులు జాగ్రత్త..

## ఇలా తయారుచేసిన టీ తాగితే చాలా డేంజర్.!

ప్రపంచంలో అత్యధికంగా వినియోగించే పానీయం టీ. లక్షలాది మంది తమ రోజును టీతో ప్రారంభిస్తారు. కానీ, చాలా మందికి టీని ఎన్ని నిమిషాలు మరిగించాలో తెలియదు. అయితే, టీని ఎంతసేపు మరిగించాలి? ఎక్కువసేపు మరిగిస్తే ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**టీని ఎన్ని నిమిషాలు ఉడకబెట్టాలి?**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, టీని 3 నుండి 5 నిమిషాలు మరిగించడం ఆరోగ్యానికి ఉత్తమం. ఈ సమయంలో టీ ఆకుల నుండి అవసరమైన యాంటీఆక్సిడెంట్లు, రుచులు, కెఫిన్ విడుదలవుతాయి. ఇది టీని రుచికరంగా, ఆరోగ్యంగా చేస్తుంది. అది మిల్క్ టీ అయినా లేదా బ్లాక్ టీ అయినా, రెండింటినీ సమతుల్యంగా మరిగించాలి, తద్వారా రుచి చెడిపోదు లేదా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉండదు. టీ తయారుచేసేటప్పుడు, మొదట నీటిని మరిగించి దానికి టీ పొడి జోడించండి. మీడియం మంట మీద 2-3 నిమిషాలు మరిగించండి. తరువాత రుచికి అనుగుణంగా పాలు, చక్కెర జోడించండి. దీని తర్వాత, 1-2 నిమిషాలు మరిగించి వెంటనే వడకట్టండి. టీని స్టవ్ మీద ఉంచి ఎక్కువసేపు మరిగించడం వల్ల రుచి చెడిపోతుంది అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

నిపుణుల అభిప్రాయం ప్రకారం, టీలో ఉండే టానిన్, కెఫిన్, యాంటీఆక్సిడెంట్లు వంటి మూలకాలు సమతుల్య సమయం పాటు మరిగిస్తే ప్రభావవంతంగా ఉంటుంది. అలా కాకుండా టీని ఎక్కువసేపు లేదా చాలా తక్కువసేపు ఉడకబెట్టినట్లయితే దాని రుచి, నాణ్యత, ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు. మీరు టీని త్వరగా తయారు చేసి తాగితే అంటే, కేవలం 1-2 నిమిషాలు మరిగించినట్లయితే టీ ఆకులలో ఉండే పోషకాలు పూర్తిగా కరిగిపోలేవు. దీని వల్ల మీరు నిజమైన టీ రుచిని పొందలేరు లేదా మీకు ఆరోగ్య ప్రయోజనాలు లభించవు.

మీరు టీని ఎక్కువసేపు, అంటే 10 నిమిషాలు లేదా అంతకంటే ఎక్కువసేపు మరిగిస్తే, దానిలోని టానిన్ పరిమాణం పెరుగుతుంది. ఇది టీని చేదుగా చేస్తుంది. అలాంటి టీ తాగడం వల్ల కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం వంటి సమస్యలు వస్తాయి. అధికంగా మరిగించిన టీలో కెఫిన్ కూడా పెరుగుతుంది. ఇది తలనొప్పి, భయము, నిద్రలేమి వంటి సమస్యలను కలిగిస్తుంది. అందుకే ఎక్కువసేపు టీని మరిగించడం మానుకోవాలి.



# ఐటీ కొలువుల్లో చిన్న నగరాల హవా


## జాబితాలో విశాఖపట్నం, వరంగల్.. 50 శాతానికి పైగా వృద్ధి: టీమ్‌లీజ్

ఐటీ కొలువుల నియామకాల వృద్ధి రేటులో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, తెలంగాణలోని వరంగల్ వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు.. మెట్రో నగరాలను మించిపోతున్నాయి. ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య కాలంలో ఈ నగరాల్లో ఐటీ నియామకాలు, గత ఏడాది ఇదే కాలం తో పోలిస్తే 50 శాతానికి పైగా పెరిగాయి. ఇదే సమయంలో బెంగళూరు, ఢిల్లీ నగరాల్లో ఐటీ కొలువుల నియామకాల వృద్ధి రేటు 12 నుంచి 15 శాతం మించలేదు. కంపెనీలకు నియామక సేవలు అందించే టీమ్‌లీజ్ డిజిటల్ సంస్థ ఒక నివేదికలో ఈ విషయం తెలిపింది. ప్రధాన ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు అన్నిటిలోనూ ఇదే ట్రెండ్ కనిపిస్తోందని ఆ సంస్థ పేర్కొంది.

**ఇతర ప్రధానాంశాలు**

- కొవిడ్ తర్వాత ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలపై ఐటీ కంపెనీల దృష్టి
- కోయంబత్తూరు, నాగ్‌పూర్, నాసిక్ నగరాల్లో 20-25 శాతం పెరిగిన నియామకాలు
- ఇండోర్, జైపూర్‌లలో 30 నుంచి 40 శాతం పెరిగిన ఐటీ నియామకాలు
- సహాయ ఉద్యోగుల నియామకాలు ప్రధాన నగరాల్లో 8-15%పెరిగితే.. చిన్న నగరాల్లో 24-31చ పెరుగుదల
- మైసూరులో జెనరేటివ్ ఏఐతో సహా డిజిటల్ టెక్నాలజీల నియామకాలు 32 శాతం అప్
- ప్రభుత్వ ప్రోత్సాహకాలు, ఐటీ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు, అంతర్జాతీయ ప్రముఖ సంస్థల రాకతో పుంజుకున్న చిన్న నగరాలు.
- ప్రధాన నగరాల్లో స్టార్టప్‌ల పోటీని తట్టుకోలేక చిన్న నగరాల బాట పట్టిన ఐటీ కంపెనీలు.
- ఫుల్ స్టాక్ డెవలపర్లు, ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్లు, సైబర్ సెక్యూరిటీ అనలిస్టులు, క్లౌడ్ స్పెషలిస్టులకు మంచి డిమాండ్

# క్రెడిట్ కార్డు లేదా.. అయినా క్రెడిట్ స్కోరు పెరగాలంటే..




నేటి జమానాలో చిన్న మొత్తాల్లో లోన్‌లు కావాలన్నా మంచి క్రెడిట్ స్కోరు ఉండటం తప్పనిసరి. కస్టమర్ల సిబిల్ స్కోరు బాగుంటేనే బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తాయి. అయితే, క్రెడిట్ కార్డు లేకపోతే క్రెడిట్ స్కోరును మెరుగుపరచడం కష్టమని కొందరు భావిస్తుంటారు. ఇది అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. మరి క్రెడిట్ స్కోరును మెరుగు పరుచుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటో ఈ కథనంలో తెలుసుకుందాం.

కొందరికి క్రెడిట్ కార్డు పొందేందుకు తగిన ఆర్థిక అర్హతలు ఉండవు. మరికొందరు వివిధ కారణాల రీత్యా క్రెడిట్ కార్డును వినియోగించరు. ఇలాంటి వారందరూ ఇతర మార్గాల్లో తమ క్రెడిట్ స్కోరును మెరుగు పరుచుకోవచ్చు. ఏ రకమైన అప్పు తీసుకున్నా క్రమం తప్పకుండా ఈఎమ్ఐలు చెల్లిస్తూ ఉంటే క్రెడిట్ స్కోరు ఈజీగా మెరుగవుతుంది. మీరు తీసుకున్న సెక్యూర్డ్, అన్‌సెక్యూర్డ్ (తనఖా లేని) రుణాలు అన్నీ జాగ్రత్తగా తీర్చేస్తే సిబిల్ స్కోరు మెరుగవుతుంది. స్వల్ప వ్యవధిలో ఎక్కువ రుణాలకు దరఖాస్తు చేసుకుంటే క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ఒక లోన్ తీర్చేశాక కొంత విరామం తరువాత అవసరమైతే మరో రుణానికి దరఖాస్తు చేసుకోవాలి.

ఏ తరహా రుణం తీసుకున్నా ఈఎమ్ఐలను సక్రమంగా చెల్లించడమే క్రెడిట్ స్కోర్ పెంచుకునేందుకు ముఖ్య సాధనమని నిపుణులు చెబుతున్నారు. గృహోపకరణాల కోసం స్వల్ప మొత్తాల్లో లోన్ తీసుకుని సక్రమంగా చెల్లిస్తే మంచి ప్రయోజనం ఉంటుంది. తదుపరి తీసుకునే లోన్‌లు మరింత త్వరగా మంజూరు అవుతాయి. దీని వల్ల రుణగ్రహీతల బాధ్యతాయుత వైఖరి ఆర్థిక సంస్థలకు అర్థమవుతుంది. అత్యవసర సందర్భాల్లో నిధులకు కటకట ఉండదు.

ఇక క్రెడిట్ స్కోర్‌పై నిత్యం ఓ కన్నేసి ఉంచాలని కూడా నిపుణులు చెబుతున్నారు. చిన్న చిన్న తప్పులు కూడా క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం చూపించే అవకాశం ఉంది. కాబట్టి, ఈ సమస్యలను ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అవసరమైన సందర్భాల్లో వెంటనే రుణం లభిస్తుంది.

# యూజర్లకు గుడ్‌న్యూస్..

## త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్..!

ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ (WhatsApp Settings > Help > Help Center > Contact Us)పై క్లిక్ చేసి యాక్సెస్ చేయొచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది. ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట Meta AI ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుంది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్స్ట్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదారుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.



# కింగ్‌తో టీమిండియా

**లండన్:** ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత పురుషుల, మహిళల క్రికెట్ జట్లు బ్రిటన్ రాజు చార్లెస్–3ని మర్యాద పూర్వకంగా కలిశాయి. మంగళవారం క్లారెన్స్ హౌస్ గార్డెన్‌లో ఇరు జట్ల ఆటగాళ్లు ఆయనతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. అలాగే కెప్టెన్ గిల్, పేసర్లు బుమ్రా, అర్ష్‌దీప్, ప్రసిద్ధ్ తదితర ఆటగాళ్లతో కింగ్ ముచ్చటించారు. అంతేకాకుండా లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టు హైలైట్స్‌ను తాను చూసినట్టు ప్లేయర్లతో కింగ్ చార్లెస్ అన్నారు. 'బ్రిటన్ కింగ్‌ను కలుసుకోవడం ఆనందంగా ఉంది. అందరితో ఆయన ఆప్యాయంగా మాట్లాడారు. అలాగే చివరి రోజు ఆటలో సిరాజ్ అవుటైన విధానం దురదృష్టకరమని, బంతి పక్క నుంచి వెళ్లి స్టంప్స్‌ను తాకిందని మాతో అన్నారు' అని గిల్ వివరించాడు.

**నాలుగో టెస్టుకు మార్పులు!**

నాలుగో టెస్టు కోసం భారత జట్టులో మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. పని ఒత్తిడిలో భాగంగా పేసర్ బుమ్రాకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. అదే జరిగితే అతడి స్థానంలో లెఫ్టామ్ పేసర్ అర్ష్‌దీప్ జట్టులోకి రావచ్చు. అలాగే చేతి వేలి గాయంతో ఇబ్బందిపడుతున్న వికెట్ కీపర్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌ను ఆడించే చాన్సుంది. ఇక వరుసగా మూడు టెస్టుల్లోనూ విఫలమైన కరుణ్ నాయర్‌ను తప్పించి సాయి సుదర్శన్‌ను తుది జట్టులోకి తీసుకోవడం ఖాయంగానే కనిపిస్తోంది. లార్డ్స్‌లో పేసర్ ఆకాశ్ కేవలం ఒకే వికెట్ తీసినా అతడి స్థానానికి ఢోకా ఉండకపోవచ్చు.

# స్టార్క్ సంచలన బౌలింగ్..

## 27 పరుగులకే విండీస్ ఆలౌట్







కింగ్ స్టన్ (జమైకా): సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టులో వెస్టిండీస్ ఘోర పరాజయం చవిచూసింది. రెండో ఇన్నింగ్స్లో కంగారూలను 121 పరుగులకు ఆలౌట్ చేసి సంబరపడిన ఆతిథ్యజట్టుకు ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. అనుహ్యంగా 27 పరుగులకే చాపచుట్టేసింది. మిచెల్ స్టార్క్ (6/9) సంచలన బౌలింగ్తో కరేబియన్ బ్యాటర్లను బెంబేలెత్తించాడు. అతనికి తోడుగా స్కాట్ బోలాండ్ (3/2) హ్యాట్రిక్తో మెరవడంతో విండీస్ పేకమేడలా కుప్పకూలింది. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇది రెండో అత్యల్ప స్కోరు. స్టార్క్ తన మొదటి ఓవర్లో మూడు వికెట్లు తీశాడు. మొత్తంగా 15 బంతుల వ్యవధిలో ఐదు వికెట్లు పడగొట్టి విండీస్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్ చరిత్రలో అతి తక్కువ బంతుల్లోనే ఐదు వికెట్లు సాధించిన బౌలర్గా స్టార్క్ రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్లో 176 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన ఆస్ట్రేలియా మూడు టెస్టుల సిరీస్ ను 3–0తో క్లీన్స్వీప్ చేసింది. విండీస్ బ్యాటర్లలో ఏడుగురు డకౌటయ్యారు. జస్టిన్ గ్రీవ్స్ (11) ఒక్కడే రెండంకెల స్కోరు చేశాడు. 87 బంతుల్లోనే 10 వికెట్లు కోల్పోయిన కరేబియన్ జట్టు తక్కువ బాల్స్లో ఆలౌటైన మూడో జట్టుగా చెత్త రికార్డు మూటగట్టుకుంది. సౌతాఫ్రికా (75, ఇంగ్లాండ్పై.. 1924), శ్రీలంక (83, సౌతాఫ్రికాపై, 2024) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.

టెస్టు క్రికెట్లో అత్యల్ప స్కోర్లు

న్యూజిలాండ్ – 26 (ఇంగ్లాండ్పై, 1955)
వెస్టిండీస్ – 27 (ఆస్ట్రేలియాపై, 2025)
సౌతాఫ్రికా – 30 (ఇంగ్లాండ్పై, 1896)
సౌతాఫ్రికా – 30 (ఇంగ్లాండ్పై, 1924)
సౌతాఫ్రికా – 35 (ఇంగ్లాండ్పై. 1899)
సౌతాఫ్రికా – 36 (ఆస్ట్రేలియాపై, 1932)
ఆస్ట్రేలియా – 36 (ఇంగ్లాండ్పై, 1902)
భారత్ – 36 (ఆస్ట్రేలియాపై, 2020)

# స్థానిక ఎన్నికలకు అధికారులు సిద్ధం

## ఖారరైన ఎంపిటిసి, జడ్పీటిసి స్థానాలు

## రిజర్వేషన్ల ప్రకటనతో రానున్న కదలిక




**హైదరాబాద్, జూలై15 :** ఉమ్మడి జిల్లాలు కనుమరుగు కావడంతో కొత్తా జిల్లాల ఆధారంగా జడ్పి ఎన్నికలు జరుగనున్నాయి. పరిషత్ ఎన్నికలే ముందు వస్తాయని అంటున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఒక జిల్లా పరిషత్ స్థానం తగ్గిపోయింది. మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలోని గ్రామాలు, మండలాలు సమీప మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం కావడంతో 'స్థానిక' ఎన్నికల ప్రక్రియ నుంచి ఈ జిల్లా లేనట్లుగానే అయ్యింది. రాష్ట్రంలో 2019 ఎన్నికల నాటికి 32 జిల్లా పరిషత్‌లు ఉండగా.. తాజాగా 31 జెడ్.పీ.లకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2019లో రాష్ట్రవ్యాప్తంగా 539 ఎంపీపీలు, జెడ్పీటీసీలకు ఎన్నికలు జరిగినా.. ప్రస్తుతం వాటి సంఖ్య 566 స్థానాలకు చేరింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 33 స్థానాలు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 10 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలున్నాయి. కాగా, ప్రభుత్వం నుంచి ఎప్పుడు ప్రకటన వచ్చినా.. స్థానిక ఎన్నికల నిర్వహణకు రెడీగా ఉన్నట్లు పంచాయితీరాజ్ అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ క్షేత్రస్థాయి–ంలో అన్ని ఏర్పాట్లు– చేస్తున్నట్లు తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో ఎంపీటీసీ స్థానాల లెక్క తేలింది. అంతకు ముందు 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. ప్రస్తుతం వాటి సంఖ్య 5,773కు తగ్గింది. గతం కంటే 44 ఎంపీటీసీ స్థానాలు తగ్గాయి. 566 ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 71 గ్రామ పంచాయ తీలు జీహెచ్ఎంసీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కలవడంతో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, రంగారెడ్డి, మేడ్చల్– మల్కాజ్‌గిరి జిల్లాల్లోని పంచాయతీలు మున్సిపాలిటీలలో విలీనం కావడంతో దీని ప్రభావం ఎంపీటీసీ స్థానాలపై పడింది. పంచాయతీ రాజ్‌శాఖ డీనోటిఫైడ్ చేసిన తర్వాత ఎంపీటీ–సీ స్థానాలు తగ్గినట్లు– అధికారులు పేర్కొన్నారు. కాగా, తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఇంద్రేశం, జిన్నారం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ రెండింటి పరిధిలో దాదాపు 18 గ్రామ పంచాయతీల వరకు ఉంటాయి. అవి పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలలో కలిస్తే ఇప్పుడున్న ఎంపీటీసీల సంఖ్యలో స్వల్ప మార్పులు చోటు–చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్రంలో మళ్లీ ఎంపీ టీసీ స్థానాల సంఖ్య తగ్గే చాన్స్ ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ 18 పంచాయతీల పునర్ వ్యవస్థీకరణ, మండల ప్రజా పరిషత్ డీలిమిటేషన్ కోసం షెడ్యూల్ జారీ చేయాల్సి ఉంటుంది. అప్పుడు పూర్తిస్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఖరారు కానున్నాయి. ఈ పంచాయ తీలకు మున్సిపాలిటీలు నోటిఫై చేస్తూ గెజిట్ విడుదల చేయాలి. పంచాయతీ రాజ్ శాఖ వీటిని డీనోటిఫైడ్ చేయాలి. అయితే, ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు శాఖల అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో గ్రామ పంచాయ తీలు, వార్డుల లెక్క తేలింది. 2019లో 12,769 గ్రామ పంచా యతీలకు ఎన్నికలు నిర్వహించగా.. వాటి సంఖ్య 12,759కి తగ్గింది. అయితే, ఇటీ–వల నల్గొండ జిల్లాలోని హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఒక పంచా యతీని డీనోటిఫైడ్ చేశారు. దీంతో పంచాయతీల సంఖ్య లో స్వల్ప మార్పులు జరిగాయి. సదరు గ్రామం పంచా యతీ రాజ్‌శాఖ పరిధిలోకి రానున్నది. పీఆర్ శాఖ ఈ పంచాయతీని నోటిఫై చేస్తే గ్రామ పంచాయతీల సంఖ్య 12,760కు చేరనున్నది. 2019లో గ్రామాల వార్డులు 1,13,136 ఉండగా.. పంచాయతీలు మున్సిపాలిటీ–లలో కలవడంతో వాటి సంఖ్య 1,12,500కు చేరింది.

# మాకొద్దీ తెల్లదొరతనమంటూ.. నినదించిన కవి

## జాతీయకవి గరిమెళ్ల సత్యనారాయణ

**శ్రీకాకుళం,జూలై15 :** మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ

తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్ర్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు. 1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలకు గుర్తుగా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహా రంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.






# పంచాయితీ ఎన్నికలపై బిఆర్ఎస్ నజర్

## మాజీమంత్రి శ్రీనివాసగౌడ్ సమాలోచనలు

**మహబూబ్‌నగర్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయితీ ఎన్నికలు బిఆర్ఎస్ నేతలకు సవాల్ కానున్నాయి. ముఖ్యంగా మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ తదితరులు ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. బిసి కేడర్‌లో ఉత్సాహం నింపుతున్నారు. ప్రస్తుతం 1,686 పంచాయతీలు, 800 ఎంపీటీసీ, 77 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. గతంలో వనపర్తి జిల్లాలో 255 పంచాయతీలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య 268కి చేరింది. ఏదుల నూతన మండలం ఏర్పాటు కావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలంలోని కొన్ని గ్రామాలను ఏదుల మండలంలో విలీనం చేశారు. అలాగే ఏదుల జడ్పీటీసీ స్థానం కూడా కొత్త మండల ఏర్పాటుతో పెరిగింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో కూడా కొత్తగా ఎర్రవల్లి జడ్పీటీసీ స్థానం పెరిగింది. నారాయణపేట జిల్లాలో కొత్తపల్లి, గుండుమాల్ జడ్పీటీ–సీ స్థానాలు కొత్తగా అయ్యాయి. కొత్త మండలాలు, పంచాయతీలకు అనుగుణంగా ఓటర్ జాబితాను సిద్ధం చేశారు. కొన్ని కొత్తగా మునిసిపాలిటీలుగా ఏర్పడగా.. వాటి పరిధిలోకి కొన్ని పంచాయతీలను విలీనం చేయనున్నారు. వాటికి మునిసిపాలిటీలతో పాటే ఎన్నికలు జరగనున్నాయి. ఇవన్నీ లెక్కలు వేసుకుని బిఆర్ఎస్ నేతలు కదులుతున్నారు. ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని సాగనున్నారు. ఇప్పటికే గ్రామాల వారీగా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.



# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం

## ఆసక్తికర విషయాలు వెల్లడించిన నాగవంశీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినీ కెరీర్‌లో దూసుకుపోతున్నాడు. గతేడాది దేవర సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన తారక్ మరికొన్ని రోజుల్లో వార్ 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాతో బాలీవుడ్ మార్కెట్‌లోనూ తన సత్తా చాటనున్నాడు. హృతిక్ రోషన్‌తో కలిసి చేస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ ఆగష్టు 15న విడుదల కానుండగా, అభిమానులు సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇదే కాకుండా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హైవోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఒకటి చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటు డగా.. దీనికోసం ఎన్టీఆర్ బరువు కూడా చాలా తగ్గాడు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ ఒక సినిమా చేయబోతున్నట్లు- వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మైథాలాజికల్ మూవీగా రానున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించబోతున్నాడు. సుబ్రహ్మణ్య స్వామి కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్ విషయాల గురించి పంచుకున్నాడు నాగవంశీ. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా చేస్తున్నారు. అందుకే ఈ సినిమాను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తున్నాం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో ఈ సినిమా లాంచింగ్‌తో పాటు శరవేగంగా షూటింగ్ ఉంటుంది. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ఈ సినిమా ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాతే ఎన్టీఆర్ ప్రాజెక్ట్ మొదలవుతుందని తెలిపాడు. త్రివిక్రమ్- ఎన్టీఆర్ సినిమా ప్రకటించడానికి భారీ స్థాయిలో ప్లాన్ చేశాం. త్రివిక్రమ్ మొదటిసారి మైథలాజికల్ సినిమా తీస్తున్నారు. సీనియర్ ఎన్టీఆర్‌ను రాముడిగా, కృష్ణుడిగా చూశాం. ఇప్పుడు తారక్‌ను నేను అలా చూపించనున్నాను. 'రామాయణ'ను ప్రకటించిన తర్వాత దేశమంతా దాని గురించి మాట్లాడుకుంది. దానికంటే భారీగా మా సినిమాను ప్రకటించాలని కొన్ని రోజులు ఆపాం. ఇప్పుడు ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మధ్యలో దీన్ని ప్రారంభించాలని అనుకుంటున్నాం. త్రివిక్రమ్- వెంకటేశ్ సినిమా ఆగస్టు నుంచి ప్రారంభం అవుతుంది. ఇది పూర్తయిన తర్వాత దీని పనులు మొదలవుతాయని నాగవంశీ చెప్పారు. ఇక విజయ్ దేవరకొండను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తారో కూడా తెలియదని నాగవంశీ అన్నారు. ఆయన ప్రస్తుతం తన సినిమాలు ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేకపోతున్నాయని బాధ పడుతున్నట్లు- చెప్పారు. ఆయన ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని అన్నారు.



# హరిహరవీరమల్లు పార్-2 మరింత పవర్‌ఫుల్

## ప్రమోషన్లలో పాల్గొంటున్న నిధి అగర్వాల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా రూపొందిన చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రం 'హరి హర వీరమల్లు'జులై 24న గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఈ మూవీ ప్రమోషన్స్‌లో పవన్ అంత యాక్టివ్‌గా పాల్గొనడం లేదు. దర్శకుడు క్రిష్ మిడ్‌స్టేజ్‌లో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్న నేపథ్యంలో ఆయన కూడా ప్రమోషన్ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. జ్యోతికృష్ణ ప్రస్తుతం ప్రమోషన్స్‌లో యాక్టివ్‌గా ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల్లో ఆయనకు గుర్తింపు తక్కువగా ఉండడంతో పెద్దగా బజ్ కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మొత్తం ప్రమోషన్ బరువు బాధ్యతలు నిధి అగర్వాల్ భుజాలపై పడింది. పంచమి పాత్రలో మెప్పిస్తున్న నిధి, గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ సినిమాపై భారీ నమ్మకంతో ఎదురుచూస్తోంది. ఈ సినిమాతో ఆమె రేంజ్ మారుతుందని ఫ్యాన్స్ కూడా భావిస్తున్నారు. ఇక సినిమాకి సంబంధించిన ప్రతి ప్రమోషన్ కార్యక్రమంలో నిధి యాక్టివ్‌గా పాల్గొంటుంది. తాజాగా ఓ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న నిధి అగర్వాల్, 'హరి హర వీరమల్లు'తో పాటు- పార్ట్ 2 గురించి కూడా కొన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించింది. మొదట సినిమాను ఒకే పార్ట్‌గా రూపొందించాలనుకున్నప్పటికీ, కథ విస్తృతంగా ఉండటంతో రెండు భాగాలుగా చేయాలని నిర్ణయించారని తెలిపింది. ఇప్పటికే పార్ట్ 2కి సంబంధించిన 20 నిమిషాల సీన్స్ షూట్ పూర్తయ్యాయని చెప్పి అభిమానులని ఆనందింపజేసింది. నిధి చెప్పిన ప్రకారం, వీరమల్లు పార్ట్ 2లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించనుంది. అలాగే, రెండో భాగం మరింత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలియజేసింది. అయితే షూటింగ్ మిగతా భాగం ఎప్పుడవుతుందనేది మాత్రం ఇంకా స్పష్టత లేదు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో పార్ట్ 1 హిట్ అయితేనే పార్ట్ 2పై క్లారిటీ- వచ్చే అవకాశం ఉంది.ఏఎం రత్నం నిర్మాణంలో, క్రిష్ మరియు జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి.



# జానకి వర్సెస్ కేరళ పేరు మార్పు

మలయాళంలో అనుపమ పరమేశ్వరన్, సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కోర్ట్‌రూమ్ డ్రామా చిత్రం జానకి వర్సెస్ కేరళ టైటిల్ చుట్టూ నెలకొన్న వివాదం చివరకు ముగిసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సూచనలతో మేకర్స్ -టైటిల్ మార్చేందుకు అంగీకరించారు. 'జానకి వర్సెస్ కేరళ' అనే టైటిల్ రాష్ట్రాన్ని లక్ష్యం చేస్తుందని కొంతమంది అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టైటిల్ మార్పును సూచించగా, దాన్ని నిర్మాతలు ఆమోదించారు. దీంతో సినిమా కొత్త టైటిల్‌గా 'జానకి వి స్టేట్ ఆఫ్ కేరళ' ను ఫిక్స్ చేశారు. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ట్రైలర్ ఇటీవల విడుదలైంది. ఇందులో కథానాయిక జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) పై జరిగే లైంగిక దాడి, ఆ తర్వాత ఆమె న్యాయానికి కోసం చేసే పోరాటం ప్రధాన ఇతివృత్తంగా కనిపిస్తుంది. ఇది సమాజంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తూ, చట్ట వ్యవస్థపైనా ఓ బలమైన సందేశం ఇస్తుందని అర్థమవుతోంది. ఈ చిత్రంలో దివ్య పిళ్ళై, శృతి రామచంద్రన్, అస్కర్ అలీ, మాధవ్ సురేష్ గోపి, బైజు సంతోష్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. కాస్మోస్ ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై జె. ఫణీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు.



# కుబేర నుంచి శంకరా సాంగ్ విడుదల

జూన్‌లో బాక్సాఫీసు ముందుకొచ్చి, ప్రేక్షకాదరణ పొందిన సినిమాల్లో 'కుబేర' ఒకటి. నాగార్జున , ధనుష్ , రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా ఈ నెల 18 నుంచి ఓటీటీ- 'అమెజాన్ ప్రైమ్ వీడియో' లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో.. చిత్ర బృందం ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్‌లు ఇస్తోంది. ఈ సినిమాలోని సాంగ్స్ ఫుల్ వీడియోలను రిలీజ్ చేస్తోంది. 'నాది నాది నాదే ఈ లోకమంతా' వీడియో సోమవారం విడుదల కాగా.. 'శంకరా' వీడియో సాంగ్ మంగళవారం విడుదలైంది.




# చిత్ర పరిశ్రమపై సెటైరికల్ మూవీ ఫంకీ



విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఫంకీ' సినిమా గురించి కీలక విషయాలను వెల్లడించారు నిర్మాత నాగవంశీ. ఈ సినిమా చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుందని ఇందులో విశ్వక్ దర్శకుడి పాత్రలో కనిపించబోతున్నారని విశ్వక్ తెలిపాడు. జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమాలో తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుండగా.. ప్రస్తుతం ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నామని నాగవంశీ తెలిపాడు. ఫంకీలో ఇప్పటివరకు వచ్చిన అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని నాగవంశీ అన్నారు. ఈ సినిమా విశ్వక్ సేన్ కెరీర్‌కు, అలాగే దర్శకుడు కేవీ అనుదీప్‌కు చాలా ముఖ్యమైన చిత్రంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# రామాయణ బడ్జెట్ నాలువేల కోట్లు

బాలీవుడ్ డైరెక్టర్ నితీశ్ తివారీ రామాయణాన్ని మరోసారి ప్రేక్షకుల ముందుకుతీసుకురానున్న విషయం తెలిసిందే. 'రామాయణ' పేరుతో ప్రతిష్ఠాత్మకంగా ఇది రూపొందుతోంది. తాజాగా దీని బడ్జెట్‌ను నిర్మాత నమిత్ మల్హోత్రా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఏకంగా రూ.4000 కోట్లతో దీన్ని నిర్మించనున్నట్లు- చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇప్పటివరకూ ఇంత భారీ బడ్జెట్‌తో భారతీయ సినిమాలు తెరకెక్కలేదన్న నమిత్ 'రామాయణ' చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందన్నారు. రెండు భాగాలు రానున్న ఈ చిత్రాన్ని సుమారు రూ.4000 కోట్లతో రూపొందించనున్నాం. ప్రపంచమంతా ఈ ఇతిహాసాన్ని చూడాలన్న లక్ష్యంతోనే దీన్ని భారీ స్థాయిలో రూపొందిస్తున్నాం. హాలీవుడ్ చిత్రాలకు అయ్యే ఖర్చు కంటే ఇది తక్కువే అని నేను భావిస్తున్నాను. తరాలు మారినా, యుగాలు మారినా రామాయణం ఎప్పటికీ గొప్ప ఇతిహాసమే అని నిర్మాత తెలిపారు. భారతీయ సినిమాపై ప్రపంచం చిన్నచూపు చూసినప్పుడు తాను నిరాశకు గురవుతానన్నారు నమిత్ మల్హోత్రా. 'రామాయణ' ప్రాజెక్ట్‌తో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తుందన్నారు. ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్న విషయం తెలిసిందే.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463